ప్రజాశక్తి
మంగళవారం 7 మార్చి 2023
8 పేజీలు
విశాఖపట్నం
అనకాపల్లి

ఆ డైరీలో ఏముంది ?

◆ డైరీ కోసం టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి తీవ్ర ప్రయత్నాలు

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'డబ్బులు పోతే పోనాయ్.. ఆర్థిక లావాదేవీలన్నీ రాసుకున్న ఆ డైరీనైనా కనీసం పోలీసుల నుంచి వెనక్కి తెచ్చుకోవాలి. లేదంటే పరువంతా పోతుంది?' అంటూ టిడిపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు తాజాగా తీవ్ర ప్రయత్నాల్లో పడ్డట్టు తెలుస్తోంది. ఇదే విషయం ఇప్పుడు విశాఖలో చర్చనీయాంశంగా మారింది.

ఎన్ని లక్షలైనా ఖర్చు చేసేందుకు వెనకాడేది లేదన్న సంకేతాలను సైతం సదరు అభ్యర్థి పోలీస్ డిపార్టుమెంటుకు తన అనుచరుల ద్వారా చేరవేసినట్లు తాజా సమాచారం. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన కంచిపాటి రమేష్ నాయుడు అక్రమంగా తరలిస్తున్న రూ.26.85 లక్షల నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు విశాఖలోని వెంకోజీపాలెం అమ్మ ఆసుపత్రికి ఎదురుగా ఉండే లవకుశ అపార్టుమెంట్‌లో ఈ నెల 4న పట్టుకుని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఒక సెల్‌ఫోన్, రెండు బైకులు, ఒక డైరీ కూడా లభ్యమైనట్లు తెలుస్తోంది. పోలీసులు మాత్రం డైరీ సంగతిని గుట్టువిప్పడం లేదు. సదరు అభ్యర్థి మాత్రం డైరీ కోసం పెద్ద స్థాయిలో పైరవీలు చేస్తున్నా ఫలితం దక్కడం లేదని తెలుస్తోంది. 'పట్టుబడ్డ డబ్బు గురించి చిరంజీవి రావుకు బాధలేదు. డైరీలో డబ్బుల పంపకానికి సంబంధించిన రహస్య సమాచారం కూడా రాసిపెట్టుకోవడంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళనలో పడ్డాయి' అని పలువురు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో ఎక్కడెక్కడ ఎంత డబ్బు పంపిణీ జరిగింది ? ఇంకా ఎవరెవరు మిగిలిపోయారు ? అన్న అంశాలన్నీ ఈ డైరీలో ఉన్నట్లు సమాచారం. దీంతో రూ.లక్షలైనా లంచాలు ఇచ్చేందుకు సదరు వ్యక్తి సిద్ధపడుతున్నా పోలీసులు మాత్రం ఈ విషయంపై నోరు మెదపడం లేదు. చిరంజీవిరావుకు 2015 నుంచీ కంచిపాటి రమేష్‌నాయుడు (పోలీసులకు పట్టుబడిన వ్యక్తి) ఆర్థిక వ్యవహారాలకు బినామీగా ఉన్నట్లు రూఢీ అవుతోంది. రమేష్‌నాయుడు సోదరుడు ఒకరు ఇతర దేశాల్లో ఉంటూ మనీలాండరింగ్ వ్యవహారాలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. పోలీసులు వీరి అకౌంట్లను చెక్ చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. కానీ ఇంతవరకూ సరైన చర్యను వైసిపి ప్రభుత్వం తీసుకోకపోవడం అంతటా చర్చనీయాంశమైంది. 'ఒక్క రమేష్ నాయుడును అరెస్టు చేసి కస్టడీలో ఉంచారు. ఈ ఆర్థిక లావాదేవీలకు మూలమైన వ్యక్తి జోలికి మాత్రం ఎందుకు వెళ్లడం లేదు ?' అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

దొందూ దొందే..!

అధికార మిగతా 2లో..

ప్రచారం నిర్వహిస్తున్న వై.వెంకటేశ్వరరావు, లోకనాథం తదితరులు

కోరెడ్ల రమాప్రభను గెలిపించండి

పట్టణ పౌర సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అచ్యుతాపురం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టణ పౌర సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పూడిమడక, అచ్చుతాపురం తదితర గ్రామాల్లో ఆయన రమాప్రభను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి మాట్లాడారు. ఉత్తరాంధ్ర సమస్యలను శాసనమండలి దృష్టికి తీసుకెళ్లే విధంగా రమాప్రభ పోరాడుతారని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధికి రమాప్రభ గెలుపు ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు కె.లోకనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.సోము నాయుడు, మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు చోడిపల్లి అప్పారావు, చేపల తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల డిఇఒ ఆకస్మిక తనిఖీలు
▶ వార్త 3లో..

వాలంటీర్లపై పింఛనుదారుల ఫిర్యాదు
▶ వార్త 7లో..

'పాంచజన్య'లో అగ్నిప్రమాదం
▶ వార్త 4లో..

ఉద్యోగుల సమస్యలు పట్టవా ?

ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను నాలుగేళ్లగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగ వర్గాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్‌సి ప్రకటించినా, బకాయి ఎప్పుడు చెల్లిస్తారో, ఎంత డబ్బు వస్తుందో ఇప్పటికీ స్పష్టత లేదన్నారు. డిఎ ఎరియర్స్ కింద లక్షలాది రూపాయలను ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకున్నారని తెలిపారు. మూడు డిఎలను ఇప్పటికీ ఇవ్వలేదని, రిటైర్ అయిన వారికి బకాయి చెల్లించలేదని తెలిపారు. ఏడాదిగా పోలీసులకు సరండర్ లీవులకు చెల్లింపులు చేయలేదన్నారు. తాము దాచుకున్న జిపిఎఫ్ సొమ్ము సంగతేంటని ప్రశ్నించారు. సిపిఎస్ ఉద్యోగులు తమ వాటా కింద దాచుకున్న రూ.1200 కోట్లు ఏమయ్యాయన్నారు. ఈ అన్యాయాలను ప్రజలందరికీ తెలియజేస్తామన్నారు. సిపిఎస్‌పై సిఎం మాట తప్పారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు 22 ఏళ్లుగా పని చేస్తున్నా మిగతా 2లో..

ఎస్‌బిసి బ్రిడ్జిపై వాహనాలను అనుమతించాలి

విశాఖ కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, పారిశ్రామిక ప్రాంత వాసులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

డాక్‌యార్డు బ్రిడ్జిని బాగు చేసే వరకూ ఎస్‌బిసి బ్రిడ్జి మీదుగా వాహనాల రాకపోకలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ గాజువాక, శ్రీహరిపురం, మల్కాపురం, సింధియా ప్రాంతాలను నగరానికి అనుసంధానం చేస్తూ నేవల్ డాక్‌యార్డు వద్ద 1968లో బ్రిడ్జి నిర్మించి సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జిగా నామకరణం చేశారన్నారు. ఈ బ్రిడ్జికి మరమ్మతులు చేసే క్రమంలో 15 నెలలపాటు పూర్తిగా మూసివేయడానికి విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. బ్రిడ్జి మరమ్మతుల నిర్ణయాన్ని తమ పార్టీ స్వాగతిస్తోందన్నారు. ఈ బ్రిడ్జి మీదుగా గాజువాక మొదలు సింధియా వరకు సుమారు 2 లక్షల మంది ప్రజలు, వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. రక్షణ రంగంతో పాటు షిప్‌యార్డు, హెచ్‌పిసిఎల్, ఐఒసి, కోరమండల్, ఆంధ్రా పెట్రో కెమికల్స్, పోర్టు ఆధారిత గొడౌన్స్ తదితర సంస్థలలోని వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు ఈ బ్రిడ్జి మీదుగా విధులకు హాజరవుతున్నారని చెప్పారు. జివిఎంసి 40, 58 నుంచి 64 వార్డులలో సుమారు రెండు లక్షల మంది ప్రజలున్నారన్నారు. వైద్యం, ఇతర అత్యవసర పరిస్థితుల్లో నగరానికి వెళ్లి రావడానికి ఈ బ్రిడ్జినే ఆధారమన్నారు. పారిశ్రామిక ప్రాంతం నుంచి అరగంటలో నగరంలోని ప్రధాన ఆసుపత్రులకు రోగులను తీసుకువెళ్లడంలో డాక్‌యార్డు బ్రిడ్జి రహదారి సంజీవినిగా ఉందన్నారు. ఈ రహదారి మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఆ డైరీలో ఏముంది ?

వైసిపి, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం.. రెండూ ఒక్క తానులో ముక్కలే అన్నది స్పష్టంగా తేలిపోయింది. వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించేందుకు పెద్ద ఎత్తున అధికార పార్టీ ఎత్తులు వేస్తూ ఎన్నికల నిబంధనలను బాహాటంగానే ఉల్లంఘిస్తోంది. రూ.26 లక్షలతో పట్టుబడ్డ కంచిపాటి రమేష్‌నాయుడు సోదరుడైన దేవా వైసిపిలో ఎంపిటిసిగా ఉన్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ గట్టిగా పరిశోధనలోకి దిగబడితే తమ పార్టీ బండారం బయటపడుతుందన్న భయాందోళన లేకపోలేదు. ఇప్పటికే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో పలు ఉల్లంఘనలతో వైసిపి రచ్చకెక్కుతోంది.

నిబద్ధతకు, నిరాడంబరతకు నిలువుటద్దం పిడిఎఫ్

మరోవైపు ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ ప్రచారం ఎంతో ఉత్తేజంగా సాగుతోంది. ప్రజా సమస్యలను తెరపైకి తెస్తూ.. ఇన్నాళ్లూ ఉత్తరాంధ్ర వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ.. తాను గెలిస్తే ఈ అంశాలన్నింటిపైనా పోరాడుతానంటూ అత్యంత విలక్షణంగా ఆమె ప్రచారం సాగడం విశేషం. పట్టభద్రులంతా ఆమె ప్రచార తీరుకు ఆకర్షితులౌతున్నారు.

ఎస్‌బిసి బ్రిడ్జిపై వాహనాలను అనుమతించాలి

15 నెలలు పూర్తిగా మూతబడితే ప్రాణాలకు భద్రత ఉండదన్న ఆందోళన అందరిలోనూ ఉందన్నారు. డాక్‌యార్డు బ్రిడ్జి రహదారికి ప్రత్యామ్నాయ రహదారిగా గొడౌన్స్, మారుతీ జంక్షన్ మీదుగా నగరంలోకి వెళ్లేందుకు అధికారులు ప్రతిపాదిస్తున్నారని చెప్పారు. ఈ రహదారిలో సుమారు ఆరు కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాలన్నారు. మూడు రైల్వే క్రాసింగ్స్ ఉన్నాయన్నారు. ఇప్పటికే రైల్వే వ్యాగన్లు తరుచూ నిలిచిపోయి ట్రాఫిక్ నిలిచిపోతోందని గుర్తు చేశారు. ఈ రహదారిలో ప్రయాణం వల్ల అత్యవసర వైద్యం సకాలంలో అందక ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, కార్మికులు సకాలంలో విధులకు హాజరవడంలో తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. ప్రజలపై అదనపు భారాలు పడతాయని తెలిపారు. షీలానగర్ కాన్వెంట్ రహదారిలో వాహన రద్దీ పెరుగుదల రోడ్డు ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. డాక్‌యార్డ్ ఎస్‌విపి బ్రిడ్జి పక్కనే తూర్పున ఎస్‌బిసి నిర్మించిన బ్రిడ్జి ఉందన్నారు. ఎస్‌విపి బ్రిడ్జి మరమ్మతులు పూర్తయ్యే వరకూ ఎస్‌బిసి బ్రిడ్జి మీదుగా వాహనాల రాకపోకలను అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ సమస్యపై ప్రభుత్వానికి, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, మేయర్‌కు, తూర్పు నావికాదళ అధికారులకు తమ పార్టీ తరపున వినతులు సమర్పించామన్నారు. అయినప్పటికీ ఇంతవరకూ ఎటువంటి చర్యలూ చేపట్టలేదన్నారు. ఈ నెల 13 నుంచి డాక్‌యార్డు బ్రిడ్జిని మూసివేస్తున్నట్లు పత్రికల్లో వార్తలు రావడంతో పారిశ్రామిక ప్రాంత ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు పి.పైడిరాజు, మల్కాపురం జోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, వి.బాబూరావు, ఎం.జయలక్ష్మి, బి.మమత, ఆర్.విమల, వై.కల్యాణి, ఎస్.వాసు, పి.వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పట్టవా ?

వారిని క్రమబద్ధీకరించలేదన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 30 శాతం జీతాలు పెంచుతామని చెప్పి మాటతప్పారన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 9 నుంచి ఆందోళనలు చేపడతామన్నారు. సమావేశంలో ఎపి జెఎసి విశాఖ జిల్లా చైర్మన్ సత్తి నాగేశ్వరరావు రెడ్డి, అనకాపల్లి జిల్లా చైర్మన్ ఎస్ఎస్‌విఎస్.నాయుడు, ఎపి రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎస్ఎ.త్రినాథరావు, నాయకులు మామిడి రవి, ఎస్.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా ఉమెన్స్ నేచురల్ లివింగ్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగం ఉమెన్స్ నేచురల్ లివింగ్ ఎక్స్‌పో మూడో ఎడిషన్‌ను ఎంవిపి కాలనీ ఆళ్వార్‌దాస్ మైదానంలో నిర్వహించారు. విశాఖపట్నం చుట్టుపక్కల ప్రాంతాలలో సహజ, సేంద్రీయ, స్థిరమైన ఉత్పత్తులతో సంబంధం ఉన్న చిన్న తరహా పారిశ్రామికవేత్తలంతా ఒకచోట కలిశారు. నూనెలు, సహజ రంగులద్దిన బట్టలు, వస్త్రాలు, సేంద్రీయ బెల్లం, మిల్లెట్ స్నాక్స్, ఆర్గానిక్ ఆవు పాల ఉత్పత్తులు, ఇంట్లో తయారుచేసిన శిశు ఆహారాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సింబయాసిస్ టెక్నాలజీ సంస్థ అధినేత ఓ.నరేష్ కుమార్, కంకటాల మల్లికార్జున్ (మల్లిక్), విజయ రవీంద్ర, శ్రావణ్ షిప్పింగ్ అధినేత జి.సాంబశివరావురావు, విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు ఆర్.సతీష్, విసిసిఐ గౌరవ కార్యదర్శి రోలాండ్ విలియమ్స్ పాల్గొన్నారు.

వృద్ధునికి ఆశ్రయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రోడ్డుపై ఉన్న పి.విజయ్ కుమార్ అనే అనాథ వృద్ధునికి ఆశ్రయం కల్పించినట్టు ఎయుటిడి ఆశ్రయ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. ఆయనకు భీంనగర్ షెల్టర్‌లో ఆశ్రయం కల్పించామన్నారు.

9న గ్రూప్ -2పై అవగాహన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అల్లూరి స్టడీ సర్కిల్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ విశాఖ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు తెలిపారు. సోమవారం సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 2:30 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఈ సదస్సు ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు కెఎస్.లక్ష్మణరావు, రిటైర్డ్ ఎఎస్‌పి కె.సత్యనారాయణ పాల్గొని విలువైన సూచనలు అందజేస్తారని తెలిపారు. ఆసక్తిగల యువత సెమినార్‌లో పాల్గొనేందుకు తమ వివరాలను shorturl.at/ikux9 లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 6300909672, 8008412798, 9966052266 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుచ్చర్లపాటి సంతోష్, ఐ.రఘు, అల్లూరి స్టడీ సర్కిల్ డైరెక్టర్ అభిమన్యు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నేడు మహిళా జర్నలిస్టులకు సత్కారం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మహిళా దినోత్సవం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కార్యవర్గ సభ్యులతో చర్చించారు. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ మంగళవారం 9 గంటల నుంచి డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో ఆయా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఉంటుందన్నారు. అనంతరం అతిథులు చేతుల మీదుగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళా జర్నలిస్టులను, ఇతర ప్రముఖులను సత్కరించనున్నామన్నారు. సమావేశంలో ఫోరం కార్యదర్శి దాడి రవికుమార్, ఆర్.నాగరాజు పట్నాయక్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విద్యార్థులు తమ మేధో శక్తిని నిరంతరం మెరుగుపరచుకోవాలని ఎయు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఉదయం ఎయు టిఎల్ఎన్ సభామందిరంలో ఉన్నత విద్యా మండలి నిర్వహించిన జోనల్ స్థాయి క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాపకశక్తికి పరీక్షగా క్విజ్ పోటీలు నిలుస్తాయన్నారు. ఉన్నత విద్యామండలి అధికారి ఎఆర్.నగేష్ పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను అను **కె.కె.శ్రీసుమత్,** తండ్రి కె.కె.నర్సింహచార్యులు, డో.నెం. 5/105, సింహాచలం పోస్టు ఆఫీస్ వీధి, విశాఖపట్నం వద్ద నివాసం ఉంటున్నాను. మా తాత కోయిల్ కందాడై జగన్నాధదాసు పేరు మీద ఉన్న **ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 1044/1963** సింహాచలం నుండి హనుమంతవాక వైపునకు బైక్‌పై వెళ్తున్న సమయం పోయినవి. దొరికిన వారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.

సెల్: 9502475461, 6301948743

IN THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II, AT: VISAKHAPATNAM
C.C.212/2022

Between :
Sri Karri Ramesh ... Complainant
And:
A.S. Constructions & Developers,
Rep. by its Managing Partners
& others ... Opposite Parties

NOTICE

To,
Opp. Party No.1 :
A.S. Constructions & Developers,
a Partnership Firm Rep. by its Managing Partners
i) Sri Amjuri Ayyappa Swamy &
ii) Sri Pilaka Ashok, D.No.50-36-3, P/22 R & B Quarters, Opp. Saibaba Temple, Seethammadhara, Visakhapatnam-13.
Opp. Party No.2 :
Sri Amjuri Ayyappa Swamy,
S/o. Lovaraju, Hindu, aged 32 years,
Rest-do-
Opp. Party No.3 : Sri Pilaka Ashok,
S/o. P. Jayaram Reddy, Hindu, aged 34 years, R/at D.No.50-24-4/8, Flat No.S-2, Siddarda Castle, P & T Colony, TPT, Seethammadhara, Visakhapatnam-13.

Please take notice that the above complaint is filed to deliver flat No.F-2 in the 1st floor measuring 867 Sft built up area and 60 Sft car parking space in the stilt floor of A.S. Enclave by completing the construction in all aspects as per the construction agreement and for other relieves etc., and the same stands posted to **23-03-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M** on the above date failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Commission.

(By Order of the Hon'ble Commission)
S.ARUN DEV & K.RAJA GOPALA RAO,
Advocates, Visakhapatnam,
Cell : 9848566903.

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER REDRESSAL COMMISSION-II, AT: VISAKHAPATNAM
C.C.340/2022

Between:
Choragudi Nirmala Jyothi ...Complainant
And:
Sri Abdul Aziz ...Opposite Party

NOTICE / SUMMONS

To,
Opposite Party :
Sri Abdul Aziz,
C/o. Ali Azaz,
R/at H.No.44-29-10/6/1,
Railway New Colony,
Near Hara Gopal School,
Visakhapatnam-530016.

Please take notice that the above case was filed by the complainant against you for causing deficiency of service by the opposite party and the same was stands posted to serve notice to you for your appearance. Opposite party therefore, required to appear either in person or through an Advocate on **15-03-2023** at **10:30 A.M** before the Hon'ble Commission-II, failing which is you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Commission-II)
K. NAGESWARA RAO,
Advocate, M.M.T.C. Colony, Seethammadhara, Visakhapatnam,
Cell : 98480 98936.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P. 10/2020 in O.S.1412/2014

Between :
S.V. Raman Kumar ...Decree Holder
And
Tarra Satish Kumar ...Judgment Debtor

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్థిని తేది. **14-03-2023** న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది. **14-03-2023 ఉదయం గం॥10.30 ని॥ల నుండి సా॥5.00గం॥ల** మధ్య సమయంలో వేలం వేయుదురు. కావున వేలంపాటలో పాల్గొన దలచిన ఆసక్తిగలవారు పై తేదిన, పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

Schedule property in RCC slabbed house, bearing D.No.49-55-19, covered by S.No.540/2A/2C, in an extent of 437 Sq.Yds situated at Vidyuth Nagar, Allipuram Extension Ward, Visakhapatnam within the limits of Greater Visakhapatnam Municipal Corporation and bounded by: **East:** Plot No.X, **South:** 40 Feet Road, **West:** Plot No.12, **North:** Plot No.8.

DHR Value : Rs. 15,00,000/-
Amin Value : Rs. 80,00,000/-
JDR Value : Not furnished

(By Order of the Hon'ble Court)
K. PYDI RAO
BEHARA. V.A. KUMAR
Advocates
Visakhapatnam. **Cell: 98483 25374**

IN THE HON`BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT: GAJUWAKA
S.O.P. 5/2022

Between :
1) Gottupalli Lakshmi, W/o. Late G. Maheswara Rao, R/at Q.No.351-B, Sector-3, Ukkunagaram, Pedagantyada, Visakhapatnam-32.
2) Gottipalli Naveen, S/o. Late G. Maheswara Rao, Rest-do-
3) Gottupalli Praveen, S/o. Late G. Maheswara Rao, Rest-do-
4) Gottupalli Pavan, S/o. Late G. Maheswara Rao, Rest-do- ...Petitioners
And
NIL ...Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా పై నెంబరు S.O.P పిటిషన్ నందు పై తెలిపిన పిటిషనర్లు అనగా 1వ పిటిషనరు భర్త, 2వ, 3వ, 4వ పిటిషనర్లుకు తండ్రిగారైన లేటు గొట్టిపల్లి మహేశ్వరరావు గారు తేది. 16-05-2021న కాలం చేసినారు. సదరు గొట్టిపల్లి (లేటు) మహేశ్వరరావు గారు M/s. APEX MEADOWS Pvt.,LTD లో ఫ్లాట్ కొనుట నిమిత్తం "The Celest" a multi storied residential apartment projectకు రూ. 12,53,063/-లు చెల్లించియున్నారు. సదరు లేటు గొట్టిపల్లి మహేశ్వరరావు గారి యొక్క Death Benifits కొరకు వారి వారసులైన పై పిటిషనర్లుని వారసులుగా డిక్లేర్ చేయమని ఇందు నిమిత్తం సక్సెషన్ సర్టిఫికేట్ జారీ చేయమని పై పిటిషనర్లు పై కోర్టులో దాఖలు చేసియున్నారు. కావున పై S.O.P పిటిషన్ విషయమై ప్రజలు ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల **తేది. 20-03-2023న** ఉదయం **గం॥10.30ని॥లకు** పై ఉదహరించిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల పై పిటిషన్ నందు ఎవ్వరికీ ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీకోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురని తెలియజేయడమైనది.

P.RAMBABU & G. NAGA KISHORE
Advocates, Visakhapatnam,
Cell: 7075731730

రి.క.నెం.219/2023/ఎ
తేది: 06-03-2023

తహాశీల్దార్ వారి కార్యాలయము
గోపాలపట్నం

పత్రికా ప్రకటన

గోపాలపట్నం మండలం, మాధవధార గ్రామ కాపురస్తురాలు, శ్రీ యం. వెంకట సత్య సూర్యం, తండ్రి సూర్యనారాయణమూర్తి లేట్, డో.నెం. 39-16-51, మాధవధార గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం వారు, ఈక్రింద పట్టికలో తెలిపిన స్థలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నెంబర్	విస్తీర్ణము
మాధవధార గ్రామం	41-1A Part	20 Sq.Yards

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా శ్రీ జాయింటు కలెక్టర్ మరియు కాంపిటేంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహాశీల్దారు, గోపాలపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసిందిగా కోరడమైనది.

తహాశీల్దార్
గోపాలపట్నం మండలం, విశాఖపట్నం

రి.క.నెం.218/2023/ఎ
తేది: 06-03-2023

తహాశీల్దార్ వారి కార్యాలయము
గోపాలపట్నం

పత్రికా ప్రకటన

గోపాలపట్నం మండలం, మాధవధార గ్రామ కాపురస్తురాలు, శ్రీ అనిపెద్ది సత్యకుమార్, తండ్రి లేట్ రామచంద్రమూర్తి, డో.నెం.39-16-53/6, మాధవధార గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం వారు, ఈక్రింద పట్టికలో తెలిపిన స్థలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నెంబర్	విస్తీర్ణము
మాధవధార గ్రామం	41-1A Part	20 Sq.Yards

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా శ్రీ జాయింటు కలెక్టర్ మరియు కాంపిటేంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహాశీల్దారు, గోపాలపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసిందిగా కోరడమైనది.

తహాశీల్దార్
గోపాలపట్నం మండలం, విశాఖపట్నం

స్పందనకు 7 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జెడ్సీ బొడ్డేపల్లి రాము నిర్వహించిన స్పందనకు 7 అర్జీలు అందాయి. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి 4, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 1, రెవెన్యూ విభాగానికి సంబంధించి 2 దరఖాస్తులను జోనల్ కమిషనర్‌కు ప్రజలు అందజేశారు.

రికార్డు స్థాయిలో అప్పన్న తలనీలాల వేలం

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం దేవస్థానం తలనీలాలకు సంబంధించి నిర్వహించిన షీల్డ్ టెండర్ల వేలంలో రికార్డు స్థాయి ధర పలికింది. దొర్ర ఎంటర్ప్రైజెస్ చెన్నైకి చెందిన కాంట్రాక్టర్ రూ.110,76,89,100కి కోట్ చేసి టెండర్ దక్కించుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ : ఎండాడ సబ్‌స్టేషన్ పరిధిలోని వి.వి.నగర్ ఫీడర్ మరమ్మత్తులు కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. బీసీ కాలనీ, వరాహగిరినగర్, పెట్రోల్ బంక్ వెనక ప్రాంతం, సిరుగుడ్ నగర్, వీవీ.నగర్, దసపల్లా లే-అవుట్ ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కెజిబివిలో ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి -ఆనందపురం : సిఐఐ యంగ్ ఇండియన్స్ విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యాన ఆనందపురం మండలం నేతేరు ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలికల మాధ్యమిక పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కెజిబివి)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. నోటి, వ్యక్తిగత, బహిష్టు పరిశుభ్రత, పిల్లల లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. సిఐఐ యంగ్ ఇండియన్స్ చాప్టర్ ప్రతినిధులు దివ్య జమ్ముల, డాక్టర్ కోపాల్ అగర్వాల్, జగదీ రాయ్ కొడాలి, హర్ష నందన్, ఇతర యంగ్ ఇండియా వైజాగ్ సభ్యులు పాల్గొన్నారు. హార్మోనీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ యాక్టివిటీ కింద ఈ శిబిరాన్ని నిర్వహించారు. సీనియర్ గైనకాలజిస్టులు, డెర్మటాలజిస్టులు, దంతవైద్యులు పాల్గొని 150 మంది బాలికలకు వైద్య పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా రూరల్ చైర్ దివ్య జమ్ముల మాట్లాడుతూ సమిష్టి చైతన్యంతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందన్నారు. గ్రామీణ బాలికలకు ఆరోగ్య సంరక్షణ అందించడమే తమ ధ్యేయమని చెప్పారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం ప్రధాన కూడలి వద్ద హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. వారి వాహనాలను ఆపి హెల్మెట్ వాడకం వల్ల కలిగే ఉపయోగాలను, వాడకపోవడం వల్ల జరిగే నష్టాలను వివరించారు.

హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పదో తరగతి పిల్లల ఇళ్లకు వెళ్లి...

డిఇఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి -పిఎం పాలెం : చంద్రంపాలెం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి డిఇఒ ఎల్.చంద్రకళ సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆకస్మిక తనిఖీ చేశారు. పిఎం.పాలెం సమీపంలో ఉన్న ఆర్‌హెచ్ కాలనీ, మధురవాడ బాలుర సంక్షేమ హాస్టల్‌లో ఆమె తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలకు మరో నెల రోజులు మాత్రమే ఉన్నందున పిల్లలు చదువులు పట్ల శ్రద్ధ వహిస్తున్నారా లేదా అని తెలుసుకునేందుకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఉపాధ్యాయులు బృందాలుగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోజుకొక పాఠశాలకు సంబంధించి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తనిఖీ చేస్తామని తెలిపారు. సమయాన్ని వృథా చేసుకోకుండా విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తగు జాగ్రత్తలను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు.

చంద్రంపాలెం పాఠశాల విద్యార్థుల ఇళ్లలో డిఇఒ చంద్రకళ

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ గౌరీశంకర్, చంద్రంపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాజబాబు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -తగరపువలస : యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం తగరపువలసలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా జి.సత్యనారాయణ, అధ్యక్షులుగా ఎల్‌వి.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులుగా జమీమా, ఎం.అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శిగా రఘుమజ్జి సూరిబాబు, కోశాధికారిగా కె.ఈశ్వరరావు ఎన్నికయ్యారు. మండల కార్యదర్శులుగా 8 మంది ఎన్నికయ్యారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ విజయానికి శక్తి వంచన లేకుండా కృషిచేయాలని కొత్త కమిటీ ప్రతినిధులు నిర్ణయించారు.

అధ్యక్షులు శ్రీనివాసరావు

ప్రధాన కార్యదర్శి సూరిబాబు

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - ఆరిలోవ : మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం కోరారు. రూరల్ తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన ఉన్న బాలికల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా బాలల సంక్షేమ సమితి ప్రతినిధులతో కలిసి సోమవారం సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అప్పారావు, సీతారాం మాట్లాడుతూ, త్వరలో జరగబోయే పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే బాలికలు చదువు, ఆరోగ్యం విషయంలో సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు వెళ్లి రావడానికి ప్రత్యేక రవాణా సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలు, దురలవాట్లుకు దూరంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలని సిబ్బందికి సూచించారు. సంరక్షణ కేంద్రంలోకి అధికారులు అనుమతి లేకుండా ఇతర వ్యక్తులను అనుమతించొద్దని, బాలికలకు తరచూగా వైద్య పరీక్షలు నిర్వహించాలని కేంద్రం వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతిభ కలిగిన వారిచే ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ ఎంఆర్ఎల్.రాధ, సభ్యులు సూర్యనారాయణ, లక్ష్మి, రజని, విజయలక్ష్మి, హోం పర్యవేక్షణాధికారి సునీత, వైద్యులు శోభారాణి, జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధులు రమేష్, అనీజా కుమారి, కౌన్సిలర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాషన్ డిజైనింగ్‌తో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి -ఆరిలోవ : ఫ్యాషన్ డిజైన్‌తో నేటి యువతకు చక్కని ఉపాధి అవకాశాలు లభిస్తాయని మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. గ్లామ్ ఫ్యాషన్ వీక్ పేరుతో ఏర్పాటుచేస్తున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పెద్దగదిలి క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా సాధికారత నేటి యువత పయనించడం సంతోషించదగ్గ విషయమన్నారు. న్యూ డిజైన్స్‌తో అందరూ మెచ్చేలా వస్త్రాలను తయారుచేయడం సంతోషించదగ్గ విషయం అని పేర్కొన్నారు. గ్లామ్ ఫ్యాషన్ వీక్ పేరుతో ఈవెంట్ ఏర్పాటుచేసి బెస్ట్ డిజైనర్లకు అవార్డులు అందజేయడంపై నిర్వాహకులను అభినందించారు. మహిళలు, ముఖ్యంగా యువత తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా ఆలోచిస్తూ పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఎంతో మందికి ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ఆర్థిక వనరులలో కొంత మొత్తాన్ని డెఫ్ అండ్ డంబ్ పిల్లలకు విరాళంగా ఇవ్వడం అనే ఆలోచన సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు ఉమ, సంతోష్‌రాజ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ హరివెంకటకుమారి

చిట్టివలసలో స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -తగరపువలస : ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ 25వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన తెలుగు, ఇంగ్లీష్ మీడియం టెన్త్ విద్యార్థులకు సోమ వారం చిట్టివలసలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్.మూర్తి, నాయకులు సోమి వెంకట్, ఎస్.గున్న, ప్రజాశక్తి సిబ్బంది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అనంతుని రథోత్సవం

ప్రజాశక్తి-పద్మనాభం : అనంతుని కల్యాణోత్సవంలో భాగంగా సోమవారం వైభవంగా రథోత్సవం నిర్వహించారు. మండల కేంద్రమైన పద్మనాభంలో కుంతీమాధవస్వామి ఆలయంలో ఉన్న అనంతపద్మనాభస్వామి, శ్రీదేవి, భూదేవి ప్రతిమలను రాత్రి పది గంటల సమయంలో పల్లకిలో ప్రధాన పురోహితులు సీతారామాంజనేయులు ప్రతిష్ఠించారు. గాలి గోపురం వద్ద సిద్ధంగా ఉన్న సుమారు 30 అడుగుల ఎత్తు ఉన్న రథాన్ని పూల మాలలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామి వారికి మొదటి పూజ అనంతరం వంశపారంపర్యంగా విజయనగరం మహారాజు కుటుంబానికి చెందిన పూసపాటి అశోక్‌గజపతిరాజు పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. రథానికి నాలుగు వైపులా కట్టిన తాళ్లతో కృష్ణాపురం గ్రామానికి చెందిన సుంకర, తాలాడ, మొకర, పద్మనాభం గ్రామాలకు చెందిన తాలాడ, అవనాపు కుటుంబీకులు, అర్జునపాలెం, ఇసుకలపాలెం, మద్ది, రెడ్డిపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజలు రథాన్ని లాగారు. రథం పద్మనాభం పురవీధుల్లో ఊరేగింది. గాలి గోపురానికి తెల్లవారు జామున 3 గంటలకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.రాంబాబు, ఇఒ ఎస్.నానాజీబాబు, సర్పంచ్ తాలాడ పాప, జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, ఎంపిటిసి కంటుబోతు లక్ష్మి, నాయకులు ఈర్ల ఈశ్వరావు, కోరాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలకు హాజరైన విద్యార్థులు

సాయి గణపతి ప్రాంగణ నియామకాల్లో 108 మంది ఎంపిక

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని గిడిజాల సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియమకాలలో 108 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.మహేశ్వరరావు తెలిపారు. చెన్నైకి చెందిన సీట్ బ్రైర్ల కంపెనీ హెచ్ఆర్ విభాగం నిర్వహించిన ఈ క్యాంపస్ నియమకాల్లో డిప్లమో మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ రౌండ్లలో నిర్వహించిన పరీక్షలలో అంతిమంగా 108 మంది అర్హత సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ మహేశ్వరరావు నియామకపత్రాలను అందజేసి అభినందించారు.

విద్యార్థినులకు క్రీడా సామగ్రి వితరణ

ప్రజాశక్తి - ఆరిలోవ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 9 లేడీస్ సర్కిల్ ఇండియా సౌజన్యంతో తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు రూ.50 వేలు విలువ చేసే స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌కు సంబంధించిన వస్తువులను అందజేశారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భవాని ద్వారా ఫుట్‌బాల్, వాలీబాల్, షటిల్, టెన్నికాయిట్, స్కిప్పింగ్ రోప్స్, నెట్ తదితర ఆట వస్తువులను విద్యార్థినులకు అందించారు. ఈ సందర్భంగా లేడీస్ సర్కిల్ సభ్యులు హైమావతి మాట్లాడుతూ, రోజూ ఆటపాటలతో గడిపేందుకు విద్యార్థినులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సభ్యులు శ్వేత జోషి, నిషా కుష్ను, హైమా, అనురాధ, ఆస్తా బజాజ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వినికిడి లోపం విద్యార్థులతో హెచ్‌ఆర్ సిజిఎం గాంధీ తదితరులు

వినికిడి పరికరాలకు స్టీల్‌ప్లాంట్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-విశాఖపట్నం: వినికిడి సమస్యతో బాధపడుతున్న వికలాంగులకు సహాయ పరికరాలను అందించడానికి కార్పొరేట్ పర్యావరణ బాధ్యత (సిఇఆర్) చొరవ కింద స్టీల్‌ప్లాంట్ రూ.10.57 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. భాగవతుల చారిటబుల్ ట్రస్ట్, ఎంవిఎస్ఎస్ స్కూల్, అరుణోదయ స్పెషల్ స్కూల్, సన్ ఫ్లవర్ స్పెషల్ స్కూళ్లలో వినికిడి లోపం ఉన్న 118 మంది పిల్లలకు వినికిడి సహాయ పరికరాలను అందించారు. మెడ్ టెక్ జోన్‌లో సోమవారం 118 మంది పిల్లలకు హియరింగ్ ఎయిడ్ స్క్రీనింగ్, ఫిక్సేషన్ క్యాంపు నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ సిజిఎం జి.గాంధీ, సిఎస్ఆర్ విభాగం ఎగ్జిక్యూటివ్‌లు, డాక్టర్ జితేంద్రశర్మ, ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్‌కు చెందిన డివిజనల్ హెడ్‌లు, శాస్త్రవేత్తలు, వైద్య బృందం, నాలుగు విద్యా సంస్థల అధిపతులు శిబిరానికి హాజరై పిల్లలు, తల్లిదండ్రులతో సంభాషించారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్

ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 2023 రాష్ట్ర డైరీని రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సోమవారం ఆవిష్కరించారు. సీతమ్మధారలోని ఒక ప్రైవేటు భవన్‌లో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ యూనిట్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ప్రపంచ పెట్టుబడులు సదస్సును విజయవంతం చేసిన జర్నలిస్టులకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు సంక్షేమానికి ఫెడరేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ముందు వరుసలో ఉందన్నారు. అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణ అధ్యక్షతన సాగిన ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కెకె.రాజు, రవిరెడ్డి, సతీష్ వర్మ, ఫెడరేషన్ విశాఖ కార్యదర్శి అనురాధ, బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, రామకృష్ణ, డి.రవికుమార్, జి.శ్రీనివాసరావు, సీతారామమూర్తి, సాంబశివరావు పాల్గొన్నారు.

దమయంతికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయీ బ్రాహ్మణుల సంఘం సభ్యులు

బియ్యం, దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -ములగాడ : ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం జెఎసి ఆధ్వర్యాన పశ్చిమ నియోజకవర్గం వెదురువాని పాలెంలో నివాసముంటున్న పి.దమయంతికి సోమవారం బియ్యం, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోల్కొండ రామకృష్ణ, ఉప్పలకు లోవరాజు మాట్లాడుతూ, పేదవారికి చేయూతనిచ్చి పేదరికాన్ని నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పుల్లేటికుర్తి సూర్యారావు, వైస్ ప్రెసిడెంట్ వంత్రావు సింహాచలం, సహాయ కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు, రేజేటి సింహాచలం, కమిటీ మెంబర్ పి.నాగేశ్వరరావు, కె.శివ, ప్రచార కార్యదర్శి టెలిగ్రాఫ్ నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్, అధికార ప్రతినిధి ఎల్ఎ.నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పోలవరంపై అఖిలపక్షం ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పోలవరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరు, కోతకు గురైన ప్రాంతాల్లో సమాంతర డయాఫ్రమ్ వాల్ నిర్మాణం, డీడీఆర్పీ, కేంద్ర జలసంఘం తీసుకున్న నిర్ణయాలు తదితర అంశాలపై వాస్తవ పరిస్థితులను తెలియచెప్పేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెంటనే అన్ని రాజకీయ పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటుచెయ్యాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి కోరారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి ప్రభావంతో ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో నదీగర్భం కోతకు గురై గ్యాప్ 1 నిర్మాణ ప్రాంతంలో 35 మీటర్ల లోతులో, గ్యాప్ 2 లో 20 మీటర్ల లోతులో రెండు భారీ అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ చెయ్యడం ద్వారా యథాస్థితికి తేవాలని డీడీఆర్పీ, కేంద్ర జలసంఘం నిపుణులు నిర్ణయించడం అభినందనీయమన్నారు. మరోపక్క రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పోలవరం నిర్మాణ జాప్యానికి, డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తొందరపాటు, అసమర్థతే కారణమని చెపుతున్నారని, దీనిపై నాడు, నేడు, ఏమి జరిగిందో.. అసలు కేంద్ర ప్రభుత్వం ఎంతమేరకు సహకారాన్ని అందిస్తుంది, నిధులు విడుదల సంగతేంటి తదితర అంశాలు ప్రజలకు తెలియాలంటే ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిలపక్షం ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఇవ్వాల్సిన ప్యాకేజీపై కూడా ప్రకటన చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో లోక్ సత్తా నాయకులు నాయుడు వేణుగోపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి- మాధవధార: మాధవధార రైల్వే ఉద్యోగులు, కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఇటీవల రైల్వేలో ఉద్యోగ విరమణ చేసిన పేడాడ రాము, కూన ప్రకాశరావు దంపతులకు మాధవధారలోని భరద్వాజ క్షేత్రంలో ఘనంగా సన్మానించారు. 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నంబాల ఈశ్వరరావు మాట్లాడుతూ, రైల్వే ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం సంఘాన్ని ఏర్పాటుచేసి రైల్వేలో పనిచేస్తున్న కార్మికుల సమస్యను పరిష్కరించడం కోసం కృషి చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. రైల్వేలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు మెరిట్ సాధిస్తే పలు ప్రోత్సాకాలను సంఘం ద్వారా ఇస్తున్నారని తెలిపారు. పేద విద్యార్థులను ఎంపికచేసి చదువుకయ్యే ఖర్చును కూడా సంఘం ద్వారా అందించడం అభినందనీయమన్నారు. ఈ

పేడాడ రాము దంపతులను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షులు కంచరాల సూర్యనారాయణ, రైల్వే కార్మిక సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు వప్పల రామచంద్రరావు, అధ్యక్షులు వావిలపల్లి వెంకట్రావు, శ్రీ మాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రామ్‌గోపాల్‌రావు, మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సనపల శ్రీకాంత్, మాధవధారలోని వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

'గీతం'ను సందర్శించిన మెడ్‌టెక్ బృందం

ప్రజాశక్తి-మధురవాడ : ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ (ఎపి మెడ్‌టెక్) అధికారుల బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సోమవారం సందర్శించింది. మెడ్‌టెక్ జోన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్స్ ఫర్ ఎడిటీవ్ మ్యానుఫ్యాక్చరింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.సంతోష్‌కుమార్, మానవ వనరుల విభాగం అధిపతి ఇ.గీతావరలక్ష్మి, ఐటి విభాగం అధిపతి చేతన్‌సాయ్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ సందర్శన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇన్నోవేషన్ హబ్ కలిగిన ఎపి మెడ్‌టెక్ జోన్‌లో నూతన ఆవిష్కరణలకు గల అవకాశాలను వివరించారు. అధ్యాపకులకు, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లతో పాటు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను తెలియజేశారు. ఐటి రంగంలో సహితం నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు అవసరం ఉందన్నారు. ఆధునిక వైద్య పరికరాలు తయారీలో 8 రకాల టెక్నాలజీలను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు భిన్నంగా ఆలోచించడం ద్వారా కొత్త మార్గాలను అన్వేషించవచ్చని, అలాంటి వారికి తాము మార్గదర్శకం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిసిజిసి డైరక్టర్ వంశీకిరణ్ మాట్లాడుతూ, ఇటీవలే ఎపి మెడ్‌టెక్ జోన్‌తో గీతం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని తెలిపారు. కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ డైరక్టర్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

'10 శాతం పెట్టుబడులు చూపించినా చాలు'

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వైసిపి నాయకులు ఊదర గొడుతున్నారని, అందులో పది శాతం చూపించినా చాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పేర్కొన్నారు. పౌర గ్రంథాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉండగా రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందడానికి, రణస్థలంలోని పవన్ కల్యాణ్ సభకు పోటీగా ద్వంద వైఖరితో సమ్మిట్ పెట్టారని విమర్శించారు. సమ్మిట్ జరిగే 3, 4 తేదీల్లో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకుండా రాష్ట్రం అభివృద్ధి చెందాలని పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా ఆహ్వానించారన్నారు. సమ్మిట్ అయిపోయిన వెంటనే ఇప్పటం గ్రామస్తుల ఇళ్లను కూల్చివేయడం ప్రారంభించారని మండి పడ్డారు. రూ.కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఆరు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారని తెలిపారు. 378 ఎంఒయులు, 13 లక్షల 41వేల 734 కోట్ల పెట్టుబడులయితే, ఇందులో ఎనర్జీ విభాగంలో మాత్రమే రూ.9,57.139 కోట్లు పెట్టుబడులని చూపించారని, ఆ విభాగంలో పెట్టుబడులకు అంత అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారని తెలిపారు. ఎనర్జీ అంటే సోలార్ పవర్ మాత్రమే అని, ఈ విభాగంలో సోలార్ పాత టెక్నాలజీ, కొత్త సాంకేతిక పరిజ్ఞానాల గురించి సదస్సులో ప్రస్తావనే లేదన్నారు. దాదాపు 70 శాతం ఎంఒయులు ఎనర్జీ రంగం అంటే ఇప్పటి పరిభాషలో సోలార్ రంగంలో వచ్చాయని చెప్పారు. గతంలో ప్రారంభమైన సోలార్ యూనిట్‌లో నుంచి వచ్చిన విద్యుత్‌ను ప్రభుత్వం తీసుకోకపోవడంతో వారు కోర్టు కెక్కారని గుర్తుచేశారు. మరల అవే ఇప్పుడు కొత్త ఎంఒయులుగా వచ్చాయని తెలిపారు. అలా గతంలో వచ్చిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్, ఇండోసోల్, గ్రీన్ కో, ఎఎం గ్రీన్ లాంటి సంస్థలపై పలు అనుమానాలు, అపోహలు, ఆరోపణలు ఉన్నాయని వివరించారు. ఈ సోలార్ ఎంఒయులలో ఎన్ని ప్రాజెక్టులు రియలైజ్ అవుతాయన్నది అనుమానమేనని పేర్కొన్నారు. ఎనర్జీ రంగంలో ఎన్ని వేల ఎకరాల భూమి కేటాయిస్తున్నారో చూడాలన్నారు. సమ్మిట్ పేరుతో రూ.వందల కోట్లను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వచ్చిన ప్రతినిధులకు ఆతిథ్యం లేక, వారంతా బయట భోజనాలు చేశారని, గిఫ్ట్ కిట్లకు కుమ్ములాట జరిగి, సమ్మిట్ సంత అయిందని విమర్శించారు. విశాఖలో రూ.40 వేల కోట్ల భూములను వైసిపి నేతలు దోచుకున్నారని, రూ.25 వేల కోట్ల భూములను తాకట్టు పెట్టారని ఆరోపించారు. డెలిగేట్స్ లేక సచివాలయ సిబ్బంది, ఉద్యోగస్తులను, విద్యార్థులను సమ్మిట్‌లో ఉంచారని తెలిపారు. సమావేశంలో జనసేన ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి.ఉషాకిరణ్, బంటు రవి, రూప పాల్గొన్నారు.

మంత్రి మూర్తి మృతి

ప్రజాశక్తి-గాజువాక: ఐఎన్‌టియుసి నాయకుడు మంత్రి రాజశేఖర్ సోదరుడు మంత్రి మూర్తి అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఆయన మృతి వార్త తెలుసుకొని పలువురు ఐఎన్‌టియుసి నాయకులు, బంధువులు నడుపూరులోని ఆయన ఇంటికి చేరుకున్నారు. మూర్తి భౌతికకాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

8న విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి -కంచరపాలెం : జీవీఎంసీ 56వ వార్డు పరిధి కంచరపాలెం మెట్టు సమీపంలో నిర్మించిన శ్రీ కోదండ సీతారామాలయంలో ఈ నెల 8న శ్రీ కోదండ సీతారామ, శ్రీ సంపత్ వెంకటేశ్వర స్వామి, ధనలక్ష్మిదేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు గొల్ల కంచరపాలెం గ్రామ అధ్యక్షులు పల్లా సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవాలు రేజేటి శ్రీరామాచార్యులు, రేజేటి సీతారామాచార్యులు పర్యవేక్షణలో వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా 11వ తేదీ ఉదయం 10 గంటలకు సీతారాములు, సంపత్ వెంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకలు ఆలయ ప్రాంగణంలో ఒకే వేదికపై ఉంటాయని తెలిపారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీరామ సేవా సమాజం పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని జయప్రదంచేయాలని కోరారు.

సిఐఎస్ఎఫ్ జవాన్ల రక్తదానం

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని స్టీల్‌ప్లాంట్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తర్ మహమ్మద్ అనీఫ్ ప్రారంభించారు. సుమారు వందమంది సిఐఎస్ఎఫ్ జవాన్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేయవచ్చన్నారు. ఒకరి రక్తదానం వల్ల ఇద్దరి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.

'పాంచజన్య'లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్ డి బ్లాక్‌లోని పాంచజన్య పోలీ ప్రొడక్ట్స్ కంపెనీలో సోమవారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించిందని ఆటోనగర్ ఫైర్ సిబ్బంది తెలిపారు. క్రోమియం వైర్ కట్ అవడం వల్ల ప్రమాదం జరిగి దట్టమైన పొగలు వ్యాపించాయని, సకాలంలో మంటలను అదుపు చేశామని చెప్పారు. ఈ ప్రమాదంలో రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

గీతంలో జాతీయ భద్రతా దినోత్సవం

ప్రజాశక్తి-మధురవాడ : జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం భద్రత దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని గీతం కేంపస్ లైఫ్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బహుళ అంతస్తులు, టెక్నాలజీ విభాగాలు, విద్యుత్ సర్క్యూట్‌ల విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా గీతం సేఫ్టీ విభాగం అధికారి కెపి.చక్రధర్ ఆధ్వర్యాన అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నమూనా ప్రదర్శన చేశారు. ప్రమాదాల నివారణకు అంకిత భావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం సెక్యూరిటీ డైరక్టర్ రమణకుమార్, గీతం సెక్యూరిటీ విభాగం అధిపతి రామాంజనేయులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా ఈ నెల 9న రహదారి భద్రతపై ర్యాలీ, 10న ప్రమాదాల సమయంలో ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సమర్థవంతంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి-దేవరాపల్లి

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. సుస్థిర పరిశుభ్రతకు రాష్ట్రంలో 4,729 గ్రామాలను ప్రకటించామని చెప్పారు. కేంద్ర జల శక్తి, తాగునీరు, పారిశుధ్య శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లోని అన్ని రాష్ట్రాల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని మాట్లాడారు. చెత్త నుండి సంపద కేంద్రాలలో భాగంగా గ్రామాల్లో 10,499 షెడ్లు నుండి 81.1 శాతం ఘనవ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ వాహనాల ద్వారా జరుతుందని తెలిపారు. మురుగు నీటి శుద్ధి కోసం తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అవలంభించడానికి గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. 607 ప్రాంతాల్లో మరుగు నీటి శుద్ధి యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం రూ.83.62 కోట్లు మంజూరు చేయగా త్వరలోనే వాటి పనులు ప్రారంభించడం జరుగుతుందని వెల్లడించారు. 2022 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ఎస్ఎన్ఎ ఖాతా నుంచి రూ.123.99 కోట్లు ఖర్చు చేయగా రూ.83.34 కోట్లు బ్యాలెన్స్ అందుబాటులో ఉందని తెలిపారు. గ్రామీణ పారిశుధ్యం కోసం 15వ ఆర్థిక సంఘం, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం 1163.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయగా అందులో 80శాతం నిధులు వినియోగించామని చెప్పారు జిల్లా, మండల పరిషత్, గ్రామపంచాయతీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తెరిచి వాటిని పిఎఫ్ఎమ్మెస్ విధానం ద్వారా నిధులు చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని వెల్లడించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో హారిణిశ్రీ ప్రతిభ

ప్రజాశక్తి-చోడవరం

మండలంలో కండిపల్లె గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న పోతుల హరిణిశ్రీ సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 332వ ర్యాంకు సాధించింది. 300 మార్కులకుగాను 273 మార్కులు సాధించింది. జాతీయస్థాయిలో బాలికల విభాగంలో 28వ ర్యాంకు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో జనరల్ కేటగిరిలో 10వ ర్యాంకు, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాలికల విభాగంలో మొదటి ర్యాంకులోను నిలిచింది. హరిణిశ్రీ ర్యాంకు సాధించడం పట్ల స్థానిక ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు, సర్పంచ్ సేనాపతి రాజశేఖర్ అభినందించారు.

హరిణిశ్రీ

నేడు వాహనాల దారి మళ్లింపు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి అర్ధరాత్రి వరకు భక్తుల రద్దీ దృష్ట్యా వాహనాల దారిమళ్లిస్తున్నట్లు బుచ్చయ్యపేట ఎస్ఐ కుమారస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం నుండి వచ్చే వాహనాలను బంగారుమెట్ట గ్రామం నుండి వీరవిల్లి అగ్రహారం మీదగా వడ్డాది నాలుగు రోడ్ల జంక్షన్‌కు, చోడవరం, పాడేరు వైపు నుండి నర్సీపట్నం వెళ్లే వాహనాలు వడ్డాది నాలుగు రోడ్లు జంక్షన్ నుండి వీరవిల్లి అగ్రహారం గ్రామం మీదగా బంగారమెట్ట గ్రామం బిఎన్ రోడ్డుకి వాహనాలను మళ్లించినట్లు వెల్లడించారు. దీనిని వాహనదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ప్రణాళికాబద్ధంగా టెన్త్ పరీక్షలు

అధికారులకు కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి ఆదేశం

ప్రజాశక్తి-అనకాపల్లి

ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 111 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, రెగ్యులర్ విద్యార్థులు 22,232 మంది, 1681 మంది ప్రైవేటు అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మాస్ కాపీయింగ్ లేకుండా చూడాలన్నారు. అని కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు స్పాట్ వ్యాల్యూషన్ అయ్యేవరకు స్థానిక భీముని గుమ్మం జీవీఎంసీ ఉన్నత పాఠశాల స్ట్రాంగ్ రూములో పటిష్ట పోలీసు బందోబస్తుతో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ దాత్రి రెడ్డి, డీఈవో వెంకట లక్ష్మమ్మ, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ హేమంత్, ఏపీఈపీడీసీఎల్ డిఇ రమణమూర్తి, డిఎస్‌పి మల్ల మహేశ్వరరావు, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

బ్రెయిన్ స్ట్రోక్‌తో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : మండలంలోని వాతంగి పంచాయతీ బట్టవారివీధి గ్రామంలో జిపి స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న బీరబోయిన సుబ్బారావు (43) బ్రెయిన్ స్ట్రోక్‌తో సోమవారం తెల్లవారు మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం... సుబ్బారావుకు ఆదివారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి తన ఇంటివద్ద కుప్పకూలి పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు వైద్యం అందిస్తుండగా పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందారు. సుబ్బారావు స్వగ్రామం రాజవొమ్మంగి మండలం దోనెలపాలెం. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి

నాటికలో ఓ సన్నివేశం

ప్రజాశక్తి -అచ్యుతాపురం

కళాకారులను ప్రతి ఒక్కరు ఆదరించి ప్రోత్సహించాలని జీవీఎంసీ విశ్రాంత కమిషనర్ పల్లి మల్లనయ్య అన్నారు. మండలంలోని హరిపాలెం గ్రామంలో పారిపల్లెమ్మ పండగ సందర్భంగా కాండ్రేగుల కన్నయ్య కుటుంబ సభ్యుల సౌజన్యంతో రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు, దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో మంచి మార్గాలను చూపించే నేటి సమాజానికి మార్గదర్శకంగా ప్రదర్శన చేసే ఆదర్శ నాటిక నాటక కళాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రానున్న రోజులలో మనిషికి ఉన్న నైతిక విలువలు కుటుంబ సభ్యుల ఐక్యత వంటి భావాలను ప్రజలకు తెలియజేసేలా నాటకాలు ప్రదర్శించాలన్నారు. హరిపాలెం గ్రామంలో సమాజానికి ఉపయోగపడేలా ఆదర్శవంతమైన ప్రదర్శనలు ఏర్పాటు చేసిన కాండ్రేగుల వారి కుటుంబాన్ని ఆయన అభినందించారు. ఆదివారం రాత్రి గుంటూరు శ్రీ సాయి ఆర్ట్స్ వారు ప్రేమతో నాన్న, ఒంగోలు జన చైతన్య కళాకారులు జీవన యానం నాటికను ప్రదర్శించారు. పెందుర్తి శ్రీ గౌరీ నటరాజ డ్రామెటిక్ అసోసియేషన్ వారు అభయారణ్యం నాటికను ప్రదర్శించారు. నాటికల నిర్వహణకు కాండ్రేగుల భోగ లింగం తదితరులు ఆర్థిక సహాయ సహకారాలను సమకూర్చారు. ఈ నాటిక పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎం సూర్యనారాయణ, కాండ్రేగుల సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కెజోగి నాయుడు, బివి రమణ, కెవి రమణ, ప్రజాతంత్ర నాట్యమండలి జిల్లా ప్రతినిధి పెంటకోట రామారావు, కె వెంకట సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ రామరాజు

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ సీఏ రామరాజు అన్నారు. స్థానిక గౌరీ గ్రంథాలయంలో సోమవారం ఉచిత కుట్టు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కాలంలో కావలసిన స్టేషనరీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేస్తామన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కోస్టల్ లోకల్ ఏరియా బ్రాంచ్ మేనేజర్ టి.మురళీమోహన్ మాట్లాడుతూ శిక్షణ అనంతరం మహిళలకు స్వయం ఉపాధిలో భాగంగా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరీ గ్రంథాలయ అధ్యక్షులు డి నూక అప్పారావు, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, కోశాధికారి భీశెట్టి కృష్ణ అప్పారావు, గ్రంథాలయ సభ్యులు పాల్గొన్నారు.

వంట పాత్రలు, ఆట వస్తువులు అందజేస్తున్న నాగభూషణం

అనాథ శరణాలయానికి వితరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల నాగభూషణం ఆధ్వర్యంలో కొక్కిరాపల్లి అనాథ శరణాలయానికి కావలసిన వంట పాత్రలు, సైకిల్, పిల్లల ఆట వస్తువులు, బట్టలను సోమవారం అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు కీర్తిశేషులు నున్న వీరభద్రరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మణికంఠ సౌజన్యంలో వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు విన్నకోట నీలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి అల్లాడ శ్రీనివాసరావు, ఆర్ మల్లేశ్వరరావు, పట్నాల కృష్ణ పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వేణుగోపాలస్వామి, సత్యనారాయణ స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు ఉన్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నడిపల్లి గణేశ్వరరావు, కర్రి బాబి, నడిపల్లి బోసు బాబు, పల్లెల గణేష్, ఎంపీటీసీ సభ్యులు పన్నీరు వెంకటలక్ష్మి చంటి, పడాల గణపతిరావు, బుదిరెడ్డి నరసింగరావు, కనుబుడ్డి శంకర్రావు, ఆర్టీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

మహిళా దినోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి - పరవాడ

రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఫార్మాసిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం ఫార్మాసిటీ హబ్‌లో ప్రారంభించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి రాంకీ ఫౌండేషన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా సోమవారం వివిధ ప్రభుత్వ, ఇతర ఫార్మా కంపెనీల్లో అత్యంత ప్రతిభను కనపర్చిన మహిళలకు రాంకీ మహిళా సాధికారత పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పిపి లాల్ కృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినట్లు, ఫార్మా రంగంలో కూడా ఎంతగానో అభివృద్ధి చెందారని తెలిపారు. విశాఖ ఫార్మా సిటీలో సుమారు 9000 నుండి 10వేల మంది వరకు మహిళలు పనిచేస్తున్నట్లు చెప్పారు. సెంటర్ ఫర్ మహిళా స్టడీస్ డైరెక్టర్ ఉషా మాట్లాడుతూ మహిళలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నా వారిపై వేధింపులు కూడా అధికంగా జరుగు తున్నాయని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ వేధింపులు ఎక్కువగా ఉన్నాయని, వీటిపట్ల మహిళ లందరూ జాగ్రత్తగా మెలగాలని, ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. జెనీత్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వింధ్య మాట్లాడుతూ మహిళలు ఇప్పటికే అన్ని రంగాలలో ప్రతిభను కనబర్చినా ఇంకా ఎంతో సాధించవలసి ఆవశ్యకత ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె.శ్రీకాంత్ శ్రీనివాస్, మ్యాక్స్ అధ్యక్షురాలు రాజేశ్వరి, పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంలో పాల్గొన్న పలు కంపెనీల మహిళలు

మజ్జిగ అందజేస్తున్న సిఐ ఈశ్వరరావు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని తాడి గ్రామం మూడు మొదాలు వద్ద జాతీయ రహదారి పక్కన స్థానిక ఉజ్వల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పరవాడ సిఐ పి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రతి ఒక్కరికీ ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు బంతికూరు గోవిందరాజు మాట్లాడుతూ ఎండాకాలం మొత్తం ప్రతిరోజూ ఇక్కడ మంచినీరుతో పాటు ప్రతి ఆదివారం మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తమ ట్రస్టు ఆధ్వర్యాన చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశామని, పేదలకు దుస్తులు అందజేశామని చెప్పారు. గతంలో యువతకు క్రికెట్ టోర్నమెంట్లు, మహిళలు, చిన్న పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎస్ఐ జి.తేజేశ్వరరావు, ట్రస్టు చైర్మన్ సోమరాజు, గ్రామ పెద్దలు పితాని నీలకంఠరావు, కోమటి సూరిబాబు, కోమటి శివాజీ, జుత్తుక రాము, ట్రస్ట్ ప్రతినిధులు జెర్రిపోతుల ప్రసాద్, బి నాగేశ్వరరావు, ముమ్మని సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ

సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా బాధితులు అందించే అర్జీలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డీఆర్వో వెంకటరమణతో కలిసి అర్జీలను స్వీకరించారు.

విరిగిన కుళాయి పైపులు

రెండు రోజులుగా తాగునీటికి ఇబ్బందులు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

మండల కేంద్రం శివారు నేతవానిపాలెం గ్రామంలో గత రెండు రోజులుగా తాగునీటికి సమస్య ఏర్పడింది. కశింకోట నుండి బంగారుమెట్ట వరకు రోడ్డుకు ఇరువైపున విస్తరణ పనులు సాగుతున్నాయి. రెండు రోజుల క్రితం నుండి బుచ్చయ్యపేట నుండి దిబిడి బ్రిడ్జి వరకు రోడ్డుకు ఒకవైపున మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఈ తవ్వకాల్లో నేతవానిపాలెంలోని మంచినీటి ట్యాంకర్ నుండి వీధి కుళాయిలకు తాగునీరు వెళ్లే పైపులు విరిగిపోయాయి. దీంతో కుళాయిలకు తాగునీరు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ మోటార్లు, తాగునీటి బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సరఫరాను పునరుద్ధరణ చేయాలని కోరుతున్నారు.

విరిగిపోయిన తాగునీటి కుళాయి పైపు

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని ధర్నా

తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఐఎం లిబరేషన్ నాయకులు

ప్రజాశక్తి-చోడవరం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను సగానికి తగ్గించాలని కోరుతూ సిపిఐఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పిఎస్.అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు జరిగి ఫలితాలు రాగానే మోడీ సర్కార్ వంట గ్యాస్ ధరను ఒక సిలెండర్‌పై రూ.50, వాణిజ్య సిలింగర్‌పై రూ.350 పెంచి ప్రజల నడ్డి విరిచే నిర్ణయం చేసిందని తెలిపారు. గతంలోనూ ఉత్తర ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు రాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు. కేంద్రం బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడంలో రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.గణేష్, కె.కొండలరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఎండి తిలక్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - కశింకోట

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎపిఎండి తిలక్ అన్నారు. కశింకోట మండల సమాఖ్య కార్యాలయంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ సహకారంతో మూడు రోజుల జరుగు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ విజన్ బిల్డింగ్‌పై దూరదృష్టి ఉండాలన్నారు. దిశ, నైపుణ్యంతో కూడిన కలలు కంటూ ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళా నాయకుల సామర్థ్యం, జవాబుదారీతనం పెంపు, సాంస్కృతిక మార్పు, నిర్మాణాత్మక అసమానతలను అధిగమించి వ్యూహాత్మక డిమాండ్లను సాధించుకొని, మెరుగైన జీవనోపాధి సాధించుకోవాలని తెలిపారు. దీర్ఘకాలిక భవిష్యత్తుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య అధ్యక్షులు కె.అరుణ, కార్యదర్శి అప్పలనరసమ్మ, ఎపిఎం ఎస్.శ్రీనివాసరావు, సీసీలు, గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎల్ఐసి, ఎస్‌బిఐ ప్రైవేటీకరణపై కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-చోడవరం

భారతీయ బీమా సంస్థ (ఎల్ఐసి), భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చోడవరంలోని ఆయా సంస్థల కార్యాలయం ముందు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి కంకణం కట్టుకుందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులాల మధ్య మతాల మధ్య అగ్గిరాజేస్తుందని విమర్శించారు. సామాన్యుడు కొనలేని విధంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూనూరు వెంకటరావు, కూండ్రపు అప్పారావు, ఐఆర్.గంగాధర్, వివిధ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఐసి కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యాన సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి - అనకాపల్లి

ఆయుష్మాన్ భారత్, భేటీ పడావో, లింగ వివక్ష నిర్మూలన, జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని, బీపీ, షుగర్ వంటి వ్యాధులు దరి చేరవని తెలిపారు. శారీరక మానసిక ఉల్లాసానికి సైక్లింగ్ ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ మురళి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో 'సంస్కృతి' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - పరవాడ

మండలంలోని పెంటసీమ బోనంగి గ్రామంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఎన్.సుందరరామిరెడ్డి జాతీయ రైఫల్ షూటింగ్ పోటీలో రజిత పతకం సాధించాడు. నేషనల్ రైఫల్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈనెల 3 నుండి 7వ తేదీ జరుగుతున్న ఎయిర్ వెపన్ ఆలిండియా ఓపెన్ పోటీలలో సుందరరామిరెడ్డి పాల్గొన్నారు. రజిత పతకం సాధించిన సందర్భంగా బుధవారం పాఠశాల ప్రాంగణంలో అభినందన సభ ఏర్పాటు చేసినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి తెలిపారు.

పతకం చూపుతున్న సుందరరామిరెడ్డి

సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న డిఎంహెచ్ఒ హేమంత్ తదితరులు

ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా వెంకన్న తోట ఉత్సవం

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం కల్యాణ వెంకటేశ్వర స్వామివారి తోట ఉత్సవం వైభవంగా జరిగింది. ఉభయ దేవేరులతో కల్యాణ వేంకటేశ్వరుడిని రాజాధిరాజ వాహనంలో అలంకరించారు. ఉపమాక ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో వున్న సీహెచ్ లక్ష్మీపురం గ్రామ సమీపంలోని తోటలోకి తీసుకెళ్లారు. అక్కడ వున్న రాతి కల్యాణ మండపంలో ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

తాటి చెట్టు దగ్ధం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక గ్రామంలో సోమవారం సాయంత్రం స్వామివారి పుష్ప తోట సమీపంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో తాటి చెట్టు కాలిపోయింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో ఊపిరి పీల్చుకున్నారు. భారీగా మంటలు చెలరేగి ఉంటే ఇటు కొబ్బరి తోటతో పాటు, స్వామివారి కల్యాణోత్సవాలు సందర్భంగా వివిధ వ్యాపారాలకు సంబంధించి వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షాపులు కూడా దగ్ధమై ఉండేవి. లక్షల్లో నష్టం జరిగి ఉండేది. ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో వ్యాపారులంతా ఊపిరి పీల్చుకున్నారు.

దగ్ధమైన చెట్టు

సాయం చేస్తున్న కుమారి, వరహాలు

కళాకారులను ఆదరించాలి

ప్రజాశక్తి - రావికమతం:కళాకారులను ప్రజలు ఆదరించాలని కవగుంట సర్పంచ్ దాసరి కుమారి, వరహాలు కోరారు. ఈ సందర్భంగా సోమవారం పిట్ల కొండయ్య హరిదాసుకు నూతన వస్త్రాలు, కానుకలు, వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గత నెల రోజులుగా గ్రామ పురవీధులలో హరినామ సంకీర్తనలు చేస్తూ మన సాంప్రదాయాన్ని చాటుతున్నారని కొనియాడారు. ఆయన పూర్వీకుల నుంచి ఇదే వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. కులవృత్తిని వదులుకోకుండా కళాకారులు ఏడాదికి ఒక మారు పర్యటించడం జరుగుతుందని తెలిపారు.

ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని కరక గ్రామంలో ఆదివారం రాత్రి రంగురాళ్ల తవ్వకాలు చేపట్టడం కోసం నిషేధిత అటవీ ప్రాంతంలోకి ప్రవేశించిడంతో అటవీశాఖ అధికారులు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం అటవీ శాఖ రేంజర్ లక్ష్మీనర్సు మాట్లాడుతూ నిషేధిత అటవీ ప్రాంతంలో 144 సెక్షన్ అమల్లో ఉండగా నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్డ జనార్ధన్, మరో వ్యక్తి కలిసి క్వారీ ప్రాంతంలో సంచరించడంతో అరెస్టు చేశామన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి

ఆర్డీఓ జయరాం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్పందన వినతులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని ఆర్డిఓ జయరాం సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. పలువురు నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జయరాం మాట్లాడుతూ, స్పందన వినతుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గొలుగొండ మండలం పాకలపాడు గ్రామం దూదేకుల సామాజిక వర్గానికి చెందిన షేక్ రామ్ సాహెబ్ సుమారు రెండు సంవత్సరములుగా వృద్ధాప్య పెన్షన్ అందించినప్పటికీ ఇటీవల కొన్ని నెలలు నుండి పెన్షన్ ఇవ్వలేదని వాపోయాడు. తనకు పెన్షన్ ఏ కారణంగా ఆగి పోయిందో తెలియదని ఆయన గోడును ఆర్డీవో ముందు తెలియపరిచాడు.స్పందించిన ఆర్డిఓ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటానని, సమస్యకు త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలియజేశారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో చూసి పరిష్కార దిశగా సరైన కారణాలు విశ్లేషించి ఇవ్వాలన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, హౌసింగ్, అగ్రికల్చర్, హెల్త్ తదితర శాఖల సిబ్బంది స్పందనలో వినతలకు పరిష్కారం చూపాలని జయరాం ఆదేశించారు.

వినతులు స్వీకరిస్తున్న ఆర్డీఓ

వివేకానంద విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి -రావికమతం: మండలంలో గుమ్మాలపాడు గ్రామంలో శ్రీరామ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద విగ్రహం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ బంటు సన్యాసినాయుడు మాట్లాడుతూ, వివేకానంద కలకత్తా నగరంలో విశ్వనాథ్ దత్త, భువనేశ్వరి దేవి దంపతులకు జన్మించారన్నారు. భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల, వాదనలతో ఖ్యాతి సాధించారన్నారు. భారత దేశంలో రామకృష్ణ మఠాన్ని స్థాపించి, దీని ద్వారా యువతకు దిశా నిర్దేశం చేశారన్నారు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా జన్మదినాన్ని పురష్కరించుకుని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమిర ఎంపీటీసీ బంట్టు విజయలక్ష్మి, శ్రీను, ఉప సర్పంచ్ బంటు రామ్ నాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్

బాధిత కుటుంబానికి హెల్పింగ్ యూత్ సాయం

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని కుసర్లపూడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మడక వరహాలు నిరుపేద కుటుంబానికి కొమరవోలు హెల్పింగ్ యూత్ సహాయం అందించారు. యూత్ సభ్యులైన కుసర్లపూడి స్కూల్లో పని చేస్తున్న దేవగుప్త నానిబాబు మాస్టర్ యూత్ సభ్యులకు తెలియజేశారు. హెల్పింగ్ యూత్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి రూ.4వేల విలువ చేసే నిత్యావసర సరుకులతో పాటు రూ.3వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుసర్లపూడి సర్పంచ్ అప్పలనాయుడు మాట్లాడుతూ, కొమరవోలు హెల్పింగ్ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలపై యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సామిరెడ్డి రామ్మూర్తినాయుడు, ఉపాధ్యక్షులు ఎస్ఎన్.పాత్రుడు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సాయం చేస్తున్న యూత్ సభ్యులు

కాపు సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా రాజా

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ :కాపు సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిగా మారిశెట్టి రాజాను నియమించారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. కాపు సంక్షేమ సేన అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా యూత్ ఇన్చార్జ్‌గా రాజా, యూత్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మాకవరపాలెం మండలానికి చెందిన పడాల నాగసింహాచలంను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు ఇచ్చిన పదవితో మరింత బాధ్యతగా పని చేసి కాపు సామాజిక వర్గానికి మంచి పేరు తీసుకు వస్తామన్నారు.

తీర్థానికి పింఛను సొమ్ము వసూలు పట్ల

వాలంటీర్లపై పింఛనుదారుల ఫిర్యాదు

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కన్నంపేట గ్రామంలో ఆంజనేయ స్వామి తీర్థం పండగ పేరుతో సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా గ్రామ వాలంటీర్లు సుమారు మూడు లక్షల రూపాయల వసూలు చేశారని పింఛనుదారులు ఆరోపించారు. ఈ సంఘటనపై గ్రామ సచివాలయంలో పలువురు పింఛనుదారులు ఫిర్యాదు చేశారు.బాధిత పింఛను దారులు స్థానిక విలేకరులకు తెలిపిన వివరాల మేరకు.. కన్నంపేట గ్రామంలో ఈనెల 12 నుంచి 14 వరకు మూడు రోజులు పాటు ఆంజనేయ తీర్థ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఆయా వేడుకల్లో సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటుకు గ్రామస్తులు చందాలు వేసుకుంటూ నిర్వహిస్తుంటారు. దీనిని ఆసరాగా తీసుకున్న గ్రామ నాయకులు ప్రతి ఏటా పింఛనుదారుల నుంచి కొంత చందాలుగా వసూళ్ల చేయడం ఆనవాయితీగా మార్చు కున్నారు. ఈ ఏడాది వృద్ధులు, వితంతువుల నుంచి రూ.1250, వికలాంగుల నుంచి రూ.1500 ల చొప్పున వసూలు చేసినట్లు పింఛనుదారులు పేర్కొన్నారు. గ్రామంలో సుమారు 245 పైగా ఉన్న పింఛన్ల దారుల నుంచి మూడు లక్షల వరకూ వసూలుకు పాల్పడినట్లు వారు తెలిపారు. సర్పంచ్ దంట్ల సత్యవతి, వైస్ ఎంపిపి దంట్ల వెంకట రమణ వర్గాల మధ్య ఏర్పడిన ఘర్షణ తో బయట పడింది. దీనిపై సర్పంచ్ దంట్ల సత్యవతి వర్గీయులు గ్రామ సచివాలయంతో పాటు ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. వైస్ ఎంపిపి వెంకట రమణ పండగ పేరుతో వాలంటీర్లు ద్వారా సామాజిక పింఛనుదారుల నుంచి డబ్బులు వసూలు చేశారని తమకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.దీనిపై విచారణ జరిపి పింఛన్ దారులకు తిరిగి డబ్బులు ఇప్పించాలని ఫిర్యాదు కోరి నట్టు వారు తెలిపారు.ఈ సంఘటన పై గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి దాలి నాయుడు ను వివరణ కోరగా పండగ పేరు తో సామాజిక పింఛన్ల దారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు పింఛనుదారులు ఫిర్యాదు చేశారని, దీనిపై క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిపి అధికారులకు నివేదిక అందజేస్తానన్నారు.



ఫిర్యాదు చేస్తున్న పింఛనుదారులు

శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న ఎంఇఓ

అభ్యసనా స్థాయిని పెంపొందించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉత్తమ బోధనతో విద్యార్థుల్లో అభ్యాసనా స్థాయిని పెంపొందించాలని ఎంఈఓ డీడీ ప్రసాద్ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాణి లలిత ఆధ్వర్యంలో జరిగిన తెలుగు అభ్యసనాభివృద్ధి శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తరగతి గదిలో పాఠ్యాంశానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తగిన వ్యూహాలతో విద్యార్థులకు బోధించాలన్నారు. రిసోర్స్ పర్సన్ కె.సత్తిబాబు అభ్యసనాభివృద్ధిపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి అప్పారావు, ఉపాధ్యాయులు టి.వి.రమణ, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.



జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

ఎన్నికల ముసాయిదా జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని 3 పంచాయతీ గ్రామాల్లో రెండు వార్డు మెంబర్లు, ఒక ఎంపీటీసీ స్థానం ఖాళీ ఏర్పడటంతో ఆకస్మిక ఎన్నికల ముసాయిదా ప్రదర్శన చేసినట్టు ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్డి వెంకటనారాయణ తెలిపారు. దేవవరం పంచాయతీ ఎంపీటీసీ, సర్పంచ్‌గాను గొర్ల రాఘవ కుమారి ఎన్నికై, ఎంపీటీసీ స్థానానికి రాజీనామా చేశారు. చినదొడ్డిగల్లు వార్డు మెంబర్, ఎంపీటీసీ స్థానానికి వెలగా ఈశ్వరరావు ఎన్నికై వార్డ్ మెంబర్‌కు రాజీనామా చేశారు. రేబాక గ్రామంలో వార్డు మెంబర్ మృతి చెందారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ఏర్పడిన ఖాళీల్లో ఎన్నికల నిర్వహించడానికి గాను ఓటర్ల వివరాలు, ఎన్నికల నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను ఆయా పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం ముసాయిదా ప్రదర్శన చేసినట్లు ఎంపీడీవో సీతారామరాజు తెలిపారు.

కోరెడ్ల రమాప్రభకు మద్దతుగా ప్రచారం

స్టీల్‌ప్లాంట్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సోమవారం కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉక్కునగరం : డాక్టర్ కోరెడ్ల రమాప్రభ విజయాన్ని కాంక్షిస్తూ స్టీల్‌ప్లాంట్‌లోని స్టోర్ జంక్షన్ వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ,మన వాణిని అసెంబ్లీలో వినిపించేందుకు డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. స్టీల్ కార్మిక సంఘాల ప్రతినిధులు జె.రామకృష్ణ, రామ్‌కుమార్, డివి.రమణారెడ్డి, బి.కామేశ్వరరావు, కర్ర ప్రకాష్, ఎన్.కృష్ణారావు, డేవిడ్, స్టీల్ సిఐటియు ప్రతినిధులు బి.అప్పారావు, పి.శ్రీనివాసరాజు, పి.నీలకంఠరావు, వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

మధురవాడ : వివిధ ప్రజా సంఘాల నాయకులు సాగర్‌నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, విజ్ఞులైన పట్టభద్రులు డాక్టర్ కోరెడ్ల ర్రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం గుడ్లవాని పాలెం, సాగర్ నగర్, సుభాష్ నగర్, ముసలయ్యపాలెం తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. సిఐటియు జోన్ కార్యదర్శి పి.రాజ్‌కుమార్, డివైఎఫ్ఐ నాయకులు వై.రాము, కెవిపిఎస్ నాయకులు విజయ్, జెవివి నాయకులు మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు ఎఐవైఎఫ్ నేతలు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు మద్దిలపాలెంలో సమావేశం నిర్వహించారు. సంఘం విశాఖ జిల్లా కన్వీనర్ ఎన్.మధు రెడ్డి, జివిఎంసి 15, 16 వార్డుల అధ్యక్షులు దారపు లక్ష్మణ్ రెడ్డి, రావి అశోక్, కెల్ల రమణ, రౌతునాయుడు పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 94, 95, 97 వార్డులో పరిధిలో డాక్టర్ రమాప్రభ గెలుపును కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యాన ప్రచారం నిర్వహించారు. 94వ వార్డు పరిధి రవినగర్, భాష్యం పాఠశాల ఐద్వా నాయకులు రమణి, సిఐటియు నాయకులు శంకరరావు, కృష్ణరాయపురంలో సిఐటియు నాయకులు బిటి.మూర్తి, 97వ వార్డు పరిధి చినముసిడివాడలో సిఐటియు నాయకులు మౌలాలి, లక్ష్మణరావు, జగన్నాథస్వామి, 95వ వార్డు పరిధి గొల్లవిల్లివానిపాలెం, పాపరాజుపాలెం ప్రాంతాల్లో సిఐటియు నాయకులు సూర్య ప్రకాష్, జయబాబు కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు.

అనంతగిరి : రమాప్రభను గిరిజన సంఘం ఆధ్వర్యాన జెడ్‌పిటిసి దీసరి. గంగరాజు, గిరిజన సంఘం మండల నాయకులు కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలకు వెళ్లి పట్టభద్రుల ఓటర్లను కలిశారు. గిరిజన సంఘం నాయకులు ఎస్. నాగులు, టోకూరు సర్పంచ్ కిల్లో మొస్య, నాయకులు జి. దేవన్న, సురేష్ పాల్గొన్నారు

డుంబ్రిగుడ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ విజయాన్ని కాంక్షిస్తూ సిఐటియు, గిరిజన సంఘం, సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని కోర్ర, కితలంగి, కిల్లోగూడ, నందివలస, గుంటసీమ గ్రామాల్లో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌బి పోతురాజు, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.సూర్యనారాయణ పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డిఎల్ పురంలో ప్రచారం

నక్కపల్లి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు కోరారు. మండలంలోని డిఎల్ పురంలో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. పట్టభద్రులను కలిసి రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గింజాల వెంకటరమణ, జనవిజ్ఞాన వేదిక సభ్యులు రాము తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి మండలం డిఎల్ పురంలో...

కోరెడ్ల రమాప్రభకు ప్రజా సంఘాల మద్దతు

అనకాపల్లి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకు ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రజా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం వారు ప్రసంగించారు. నిరుద్యోగ యువత, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలు పిడిఎఫ్ అభ్యర్థి గెలుపుతోనే పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ, అఖిలభారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎస్ అజయ్ కుమార్, సామాజిక హక్కుల వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు రాజాన దొరబాబు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరాలశెట్టి సత్యనారాయణ, ఎల్ఐసి ఏజెంట్ కుమార్, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విత్తనాల పోతురాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర కుమార్, ఏఐటీయూసీ నాయకులు ఈశ్వరరావు, ఒమ్మి శ్రీను, సిఐటియు నాయకులు చలపతి పాల్గొన్నారు.

అనకాపల్లిలో మద్దతు తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

సిహెచ్.నర్సింగరావుకు విరాళం అందజేస్తున్న రాజు

అల్లూరి విజ్ఞాన కేంద్రానికి రూ.5 లక్షల భూరి విరాళం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : నగరంలోని డాబా గార్డెన్స్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రానికి రూ.5 లక్షల భూరి విరాళాన్ని డెక్కన్ ఫెర్రో ఎల్లాయిస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిఎస్ఆర్.రాజు సోమవారం అందజేశారు. విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ సిహెచ్.నర్సింగరావు ఆ మొత్తాన్ని స్వీకరించారు. సిఎస్ఆర్ నిధి నుంచి ఈ సొమ్మును రాజు అందజేశారు. విరాళం అందజేసిన ఆయనకు నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దళిత సంఘం నేతలు

నిందితులపై చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘం నాయకులు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: దళిత యువకుడు హత్యపై స్థానిక ఆర్డిఓ జయరాంకు దళిత సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ముందుగా స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక విలేకరులతో దళిత నాయకులు మాట్లాడుతూ, పాయకరావుపేట మండలంలో గ్రామ దళిత యువకుడు వడ్లమూరి నాగేందర్‌ను గత నెల 28న హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. జిఎస్‌సి కన్వీనర్ చిట్ల చలపతిరావు మాట్లాడుతూ, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకో వాలన్నారు. రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ, నాగేంద్ర కుటుంబానికి ఐదు ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. ఈ ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా నిందితులను అరెస్టు చేయకపోవడం అన్యాయమన్నారు. దళితుల ప్రాణాలంటే ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇదే కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.అప్పలరాజు, ఆరుగుల రాజబాబు, జి సహదేవుడు, కిడారి మల్లేష్, అర్జున్, యాదగిరి దాసు, లావరాజు, నాగేశ్వరరావు, డివిజన్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

50 గ్రామాల్లో రీసర్వే

- ఆర్‌డిఒ జయరాం

ప్రజాశక్తి-రోలుగుంట: నర్సీపట్నం డివిజన్ పరిధిలో మొదటి విడతగా 50 గ్రామాల్లో రీ సర్వే జరిగిందని, రెండవ విడత 85 గ్రామాల్లో సర్వే జరుగుతుందని ఆర్డీవో హెచ్‌వి.జయరాం తెలిపారు. రోలుగుంట మండలంలో సర్వేను పరిశీలించారు. మండలంలో మొదటి దఫాలో అర్ల బిజిపేట, వెదుళ్లవలస, ఎంబి.పట్నం గ్రామాల్లో రీ సర్వే జరిగిందన్నారు. రెండవ దఫా 5 గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఆయన వెంట తహాశీల్దార్ వెంకటేశ్వరరావు ఉన్నారు.

చెరువును ఆక్రమిస్తున్నారని.. పనులు అడ్డగించిన ఆయకట్టుదారులు

ప్రజాశక్తి- చీడికాడ: పూర్వం నుండి చెరువుగా రికార్డు, మ్యాప్‌లో నమోదై ఉండగా ఆ చెరువును తాను కొనుగోలు చేశానని ఓ భూస్వామి తుప్పలు తొలగిస్తుండగా ఆయ కట్టు దారులు అడ్డుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయకట్టు రైతులు పోతల ముత్యాల నాయుడు, చొక్కాకుల చిన్నం నాయుడు, చొక్కాకుల కోటి, గూనూరు మల్లు నాయుడు, చొక్కాకుల మోహన్ రావు, ముత్యాల నాయుడు, కాళ్ళ ముత్యాల నాయుడు, ముర్రు శ్రీను, చొక్కాకుల అప్పలనాయుడు, చొక్కాకుల నాయుడు, చోక్కల వెంకటరావు, విష్ణు, రామారావు, నాయుడు, దేవుడు నాయుడు, మహాలక్ష్మి నాయుడులు సోమవారం చెరువు వద్ద అక్రమంగా తుప్పలు తొలగిస్తున్న వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చీడికాడ మండలంలోని జి.కొత్తపల్లి రెవెన్యూలో 14/3 సర్వే నెంబర్‌లో సుమారు నాలుగు ఎకరాల 30 సెంట్ల జగ్గమ్మ చెరువు ఉంది. 1935కు ముందునుండే చెరువుగా రికార్డులో నమోదై ఉంది. దీని ద్వారా దిగువన గల సుమారు 60 ఎకరాలకు సాగు నీరు అందిస్తూ పంటలను రైతులు పండించుకుంటున్నారు. ఈ చెరువు దిగువున జి.కొత్తపల్లి, పెద్ద గోగాడ, తురువోలు గ్రామాలకు చెందిన సుమారు 50 మంది రైతులకు చెందిన సాగుభూమి ఉంది. దీనికి ఆధారం కూడా జగ్గమ్మ చెరువే. గతంలో ఈ చెరువును 2002 - 2003లో కూడా ఉపాధి హామీ పనులు ద్వారా అభివృద్ధి చేశారు. గతంలో ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులకు వీలుగా చెరువుకు మదుములు నిర్మించి, తూములు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ఆ చెరువును కొనుగోలు చేశాననడంలో వాస్తవం లేదని చెరువుని ఎలా కొంటారని రైతులు ప్రశ్నించారు.జగ్గమ్మ చెరువు గత 88 సంవత్సరాలుగా చెరువు గానే నమోదయి ఉందని, ఇందుకు సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని రైతులు తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా ఈ విషయంపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని, ఇది వాస్తవం అయితే అధికారులతో విచారణ జరిపించి రైతులకు న్యాయం చేస్తానన్నారు.

పనులు అడ్డగిస్తున్న ఆయుకట్టు రైతులు

శ్రీచైతన్య స్కూల్‌లో 'ఫ్యామిలీ గ్లోరీ'

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ గ్లోరీ కార్యక్రమంలో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబ వ్యవస్థ పై అవగాహన కలిగే విధంగా ఫ్యామిలీ గ్లోరి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతరించి పోతున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థను పునరుద్ధించేందుకు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో పాటు సమాజంలో పెద్దలందరని గౌరవించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చిటికెల శ్రీను తెలిపారు.విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక విద్యతో పాటు పలు అంశాల్లో అవగహన కలిగేలా స్మార్ట్ లివింగ్ కార్యక్రమం ప్రవేశపెట్టి కుటుంబం, ఆరోగ్యం, దేశభక్తి వంటి పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర శ్రీచైతన్య పాఠశాలల ఏ.జి.యం ఎం.వి.సురేష్, గాజువాక ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ, జోనల్ కోఆర్డినేటర్ లెంక రాజేష్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎన్. వి. రమణ, డీన్- వానపల్లి నాగేశ్వరరావు, ప్రైమరీ ఇన్ ఛార్జ్ నాగ మైథిలీ, సత్యప్రభ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను సన్మానిస్తున విద్యార్థులు

DONATE BLOOD SAVE LIFE
ప్రజాశక్తి
విశాఖ ఎడిషన్ 25వ వార్షికోత్సవ మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
బ్లడ్ డొనేషన్ క్యాంప్
తేది: 8-3-2023 బుధవారం
సమయం : ఉదయం 9 గంటలకు
స్థలం : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా, విశాఖపట్నం.
స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ప్రాణదాతలుకండి!
పేర్లు నమోదు చేసుకునేందుకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
దేముడుబాబు : 9490099672
ఎస్.ఎస్.రవి : 9490099676
రాజ్‌కుమార్ : 8712900005